క్లుప్తంగా

రక్తదాతలకు సత్కారం



సాధిక్‌అలీకి జ్ఞాపిక అందజేస్తున్న చిరంజీవి

ఖమ్మంగాంధీచౌక్: చిరంజీవి బ్లడ్‌బ్యాంక్‌కు పలుమార్లు రక్తదానం చేసిన దాతలను హైదరాబాద్‌లోని చిరంజీవి ఛారిటబుల్ ట్రస్టులో సత్కరించారు. ఈ మేరకు నగరానికి చెందిన ఎండీ.సాధిక్ అలీని సినీ నటుడు చిరంజీవి సన్మానించి జ్ఞాపిక అందించారు. పలువురు అలీని అభినందించారు.

సెలవుల్లో కేఎంసీ కమిషనర్

ఖమ్మంమయూరిసెంటర్: కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య సోమవారం నుంచి వారం రోజుల పాటు సెలవుల్లో ఉన్నారు. వ్యక్తిగత పనిపై కమిషనర్ సొంత ఊరికి వెళ్లినట్లు సమాచారం. ఈ వారం రోజుల పాటు కేఎంసీ కమిషనర్ బాధ్యతలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజకు అప్పగించినట్లు తెలిసింది.

వినతి..



వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

నేలకొండపల్లి: జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో నేలకొండపల్లి, కూసుమంచి జర్నలిస్టులు దయాకర్‌రెడ్డిని కలిసి సమస్యను వివరించారు. ఇళ్ల స్థలాలు జర్నలిస్టుల కోరిక మేరకు స్థానికంగా స్థలాలు అందించేలా కార్యాచరణను రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలంపల్లి నాగేశ్వరరావు, దేగల వెంకటేశ్వర్లు, నరసింహారావు, నాగరాజు, వనం అచ్యుత్ రావు, వెంకన్న, ఆంజనేయులు, మాతంగి భార్గవ్, సతీష్, లక్ష్మణ్, తిప్పర్తి సైదులు, రామచంద్రారావు, ఉపేందర్, కోటయ్య ఉన్నారు.

నూతన కమిటీకి అభినందన

ఖమ్మంమయూరిసెంటర్: ఇటీవల ఎన్నికైన కమ్మ మహాజన సంఘం కమిటీ బాధ్యులు, సభ్యులు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, గరికపాటి వెంకటేశ్వర్లు, నెల్లూరి చంద్రయ్య, మిక్కిలినేని నరేందర్, కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, మందడపు సుధాకర్‌లను ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీని అభినందించి, నూతన కమిటీ తీసుకోవాల్సిన కార్యక్రమంపై చర్చించారు. నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికనేందుకు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా ఉండేలా సంఘం పనిచేయాలని కమిటీకి సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కొల్లు రఘు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చావా రాము, వైస్ ప్రెసిడెంట్ కర్నాటి రమాదేవి, జాయింట్ సెక్రెటరీ వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మల, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, కోలేటి నవీన్, మేదరమెట్ల స్వరూపరాణి, నల్లమల ఆనంద్, నంబూరి సత్యనారాయణ ప్రసాద్, పోతినేని భూమేశ్వర్, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, కో ఆప్షన్ సభ్యులు బండి రవి కుమార్ పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	సంక్రాంతికి వస్తున్నాం
వినోద	తండేల్
సాయిరాం	డాకు మహారాజ్
ఆదిత్య	గేమ్ చేంజర్
శ్రీనివాస	డాకు మహారాజ్
సినీ గెలాక్సీ	ఏజెంట్ గై 001

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	16	బచ్చలికూర	3
వంకాయ	28		20
బెండకాయ	44	పాలకూర	3
పచ్చిమిర్చి	24		20
కాకర	44	చుక్కకూర	3
బీర	48		20
దొండ	30	తోటకూర	3
పొట్లకాయ	34		20
చిక్కుడు	38	గోంగూర	4
గోరుచిక్కుడు	44		20
క్యాబేజీ	20	మెంతికూర	2
క్యాలీఫ్లవర్	30		20
ఆలుగడ్డ	30	కొత్తిమీర	1
చామగడ్డ	48		40
క్యారెట్	38	పుదీన	1
క్యాప్సికం	50		25
బీట్‌రూట్	24	-ఖమ్మం వ్యవసాయం	

ట్రేడ్ లైసెన్సులపై అలసత్వం

లైసెన్సులు లేకుండానే కొనసాగుతున్న వ్యాపారాలు

- ఆదాయం కోల్పోతున్న కేఎంసీ
- ప్రత్యేక డ్రైవ్‌లు పెట్టినా కనిపించని ఫలితం





ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని ఓ వ్యాపారికి నోటీసు ఇస్తున్న కేఎంసీ సిబ్బంది

ఖమ్మంమయూరిసెంటర్: నగరాలు, పట్టణాల అభివృద్ధి ప్రధానంగా ఆదాయ వనరులపైనే ఆధారపడి ఉంటుంది. కేఎంసీలో ఇంటి, పంపు పన్నుల తర్వాత అధికంగా ఆదాయం సమకూరేది ట్రేడ్ లైసెన్సులతో మాత్రమే. పన్నుల వసూళ్లలో రాణిస్తున్న కేఎంసీ అధికారులు ట్రేడ్ లైసెన్సులు జారీ చేయడంలో పూర్తిగా విఫలమవుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ట్రేడ్ లైసెన్సులతో నగరంలో రూ.5 కోట్లకు పైగా ఆదాయం పొందవచ్చని అధికారులు అంచనా వేసినప్పటికీ ఆ స్థాయిలో లైసెన్సులు జారీ చేయలేకపోతున్నారు. దీంతో కేఎంసీ పెద్ద మొత్తంలో ఆదాయాన్ని కోల్పోతుంది.

పెరుగుతున్న అలసత్వం..

నగరం విస్తరించడంతో వేలాదిమంది దుకాణాలను ఏర్పాటు చేసి వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో జనావాసాలు కన్నా వ్యాపార వాణిజ్య సముదాయాలే ఎక్కువగా ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. కానీ ట్రేడ్ లైసెన్సులు ఉన్న దుకాణాలు మాత్రం వందల సంఖ్యలో కూడా లేవనే విమర్శలు ఉన్నాయి. దుకాణాలకు లైసెన్సులు జారీ చేయడంలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో సగం మంది కూడా లైసెన్సులు తీసుకోవడం లేదని, దీని మూలంగా కేఎంసీ ఆదాయం కోల్పోతుందన్న విమర్శలు ఉన్నాయి.

ఆదాయం కోల్పోతున్న వైనం..

నగరంలో సుమారు 200 ఆస్పత్రులు ఉండగా వారంతా కొత్త చట్టం ప్రకారం పన్నులు చెల్లించలేమని న్యాయస్థానంను ఆశ్రయించి స్టే తెచ్చుకోగా వారి నుంచి సుమారు రూ. 2 కోట్ల ఆదాయం నిలిచిపోయిందని అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి. ఇక ఇతర వ్యాపార సముదాయాలు ట్రేడ్ లైసెన్సులు తీసుకోకపోవడంతో అనేక భవనాల్లో ఉన్న వ్యాపార సముదాయాలకు సంబంధించి కమర్షియల్‌కు బదులు రెసిడెన్షియల్ భవనాలుగా చూపించి పన్నులు చెల్లిస్తున్నరనే విమర్శలు ఉన్నాయి. దీంతో కేఎంసీకి రావాల్సిన ఆదాయంలో భారీగా గండి పడుతుందన్న ఆరోపణలు ఉన్నాయి.

ఫలించని ప్రత్యేక డ్రైవ్‌లు..

ప్రతీ ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుండే అధికారులు ట్రేడ్ లైసెన్సులపైనే దృష్టి సారిస్తూ ప్రత్యేక బృందాలు, కౌంటర్లను ఏర్పాటు చేసి లైసెన్సులు జారీ చేస్తున్నా వాటిని తీసుకునేందుకు మాత్రం వ్యాపారులు ముందుకు రావడం లేదు. ఈ ఏడాది లైసెన్సుల జారీపై ప్రత్యేక దృష్టి సారించి శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, జవాన్లకు ఈ బాధ్యతను అప్పగించి లైసెన్సులు లేని వారికి వీరితో రెడ్ నోటీసులు ఇప్పిస్తున్నారు. అయినా ఫలితం రావడం లేదని తెలుస్తోంది. నగరంలో సుమారు 10 వేలకు పైగా వ్యాపార సముదాయాలు ఉంటే ఇప్పటి వరకు కేవలం 2,500 ట్రేడ్ లైసెన్సులు మాత్రమే జారీ అయినట్లు సమాచారం. ఇప్పటి వరకు కేఎంసీకి రూ.80 లక్షల వరకు మాత్రమే ట్రేడ్ లైసెన్సుల ద్వారా ఆదాయం వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు.

ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం..

ట్రేడ్ లైసెన్సుల జారీపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. ఆర్థిక సంవత్సరం ముగింపు కారణంగా ఆస్తి, పంపు పన్నులపై అధికారులు, సిబ్బంది నిమగ్నమయ్యారు. కమిషనర్ ఆదేశాలతో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, జవాన్లకు ట్రేడ్ లైసెన్సుల ఫీజు వసూళ్ల బాధ్యత అప్పగించాం.

– జి.శ్రీనివాస్, ఆర్‌వో, కేఎంసీ

ముందస్తుగా తీసుకుంటేనే..

నగరంలో అనేక మంది పారాలు ప్రారంభించినా ట్రేడ్‌లైసెన్సులు తీసుకోవడం లేదు. దీంతో ఇటు కేఎంసీకి ఆదాయంలో గండిపడడంతో పాటు వ్యాపారులకు పలు సమస్యలు ఎదురవుతున్నాయి. ముందుగానే ట్రేడ్ లైసెన్సు తీసుకొని వ్యాపారం చేసుకునే వారికి బ్యాంక్ రుణాలు సకాలంలో వస్తున్నాయి. లైసెన్సులు ఉన్న వారు కొత్త ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లైసెన్సు రెన్యువల్‌ను మార్చి 15 లోపు చేయిస్తే వారికి అపరాధ రుసుము నుంచి మినహాయింపు లభిస్తుంది. 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లైసెన్సు రెన్యువల్‌ను ఈ ఏడాది మార్చి 15 లోపు చేయించుకోవడం ఉత్తమమని అధికారులు చెబుతున్నారు.

సానుకూల నిర్ణయం తీసుకోకపోతే సమ్మె..



మాట్లాడుతున్న రమేష్

ఖమ్మం మామిళ్లగూడెం: సమ్మె నోటీసుపై ప్రభుత్వ యాజమాన్యాలు నిరంకుశంగా వ్యవహరిస్తున్నాయని, సమస్యల పరిష్కారానికి సానుకూల నిర్ణయం తీసుకోకపోతే సమ్మెకు సిద్ధమని ఆర్టీసీ ఖమ్మం రీజియన్ జేఏసీ చైర్మన్ పిల్లి రమేష్ అన్నారు. ఆదివారం ఖమ్మం డిపో జేఏసీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ ఖమ్మం డిపో జేఏసీ చైర్మన్ బేతంపుడి బుచ్చిబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ... కార్మికశాఖ సోమవారం హైదరాబాద్‌కు చర్చలకు పిలిచారని, ఈ చర్చల్లో యాజమాన్యం సానుకూల నిర్ణయం తీసుకోకపోతే సమ్మె చేయటానికి వెనకాడబోమన్నారు. ఆర్టీసీలో ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని, 2021 వేతన సవరణ వెంటనే అమలు చేసి వాటి ఎరియర్స్‌తో పాటు 2017 వేతన సవరణకు సంబంధించిన అలవెన్స్‌లను పెంచి ఎరియర్స్‌ను చెల్లించాలన్నారు. ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్టీసీ సంస్థకు ఇవ్వాలని, జీబీఎం సంస్థ ద్వారా ఎలక్ట్రికల్ బస్సుల ప్రవేశాన్ని నిలిపివేయాలని కోరారు. ఇప్పటివరకు రిటైరన కార్మికులకు ఇవ్వాల్సిన అన్ని రకాల బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు గుడిబోయిన శ్రీనివాసరావు, దామాల లాజర్, పెద్దిపాక వెంకటేశ్వర్లు, షేక్ అన్వర్, రామకృష్ణ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల వార్షికోత్సవం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

ఖమ్మం సహకారనగర్: హార్వెస్ట్ ప్రీ ప్రైమరీ పాఠశాల వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు జంగాల సునీల్‌కుమార్, క్రెస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ వై.నాగమణి, విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డిలు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రైమరీ హెచ్‌ఎం మానస, ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర ఆలయానికి సోలార్ వెలుగులు



ఆలయంలో అమర్చిన సోలార్‌యూనిట్

ఖమ్మంఅర్బన్: నగరంలోని 4వ డివిజన్‌లోని శ్రీ అభయ వేంకటేశ్వరస్వామి దేవాలయానికి సోలార్ వెలుగులు అందబోతున్నాయి. సోలార్ యూనిట్ స్థాపనకు రూ.6 లక్షల 50 వేల పైగా ఖర్చు అవుతుండగా తొలుత ఆలయ కమిటీ దేవాలయం నుంచి రూ.1 లక్ష చెల్లించి మిగిలిన మొత్తం రుణం రూపంగా తీసుకుని యూనిట్ స్థాపించనున్నారు. సోలార్ యూనిట్ స్థాపనలో దాతలు ముందుకొచ్చి దేవాలయానికి వెలుగు అందించే దీంట్లో భాగస్వామ్ములు కావాలని దేవాలయ కమిటీ చైర్మన్ బొల్లి కోమరయ్య, ప్రధాన కార్యదర్శి పురం తిరుపతిరావు, కోశాధికారి మల్బూర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు దాతలను వేడుకుంటున్నారు. ప్రస్తుతం దేవాలయంకు ప్రతీ నెలా విద్యుత్ బిల్లు రూ.6 వేల నుంచి 10 వేల వరకు వస్తుందని సోలార్‌తో విద్యుత్ ఉత్పత్తితోపాటు, ఆర్థికంగా భారం కాకుండా ఉంటుందని కమిటీ నిర్ణయించి సోలార్ యూనిట్ అమర్చడం జరిగిందన్నారు.

వైద్య శిబిరం విజయవంతం

నేలకొండపల్లి: స్థానిక సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం విజయవంతమైంది. ఆదివారం నూతక్కి గంగాధర్‌రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. వివిధ రోగులు మొత్తం 168 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు భారవి, డాక్టర్.సుబ్బారావు, ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, కార్యదర్శి కేవీ.రెడ్డి, కోశాధికారి జి.నాగేశ్వరరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, దండా సూర్యానారాయణ, వి.భాస్కర్ రావు, సైదారావు, జమాల్‌పాషా, అబ్దుల్ రహీం, నరసింహారావు, కోదండరామారావు, సామాల మల్లికార్జున్‌రావు పాల్గొన్నారు.

'ఫుడ్‌పాయిజన్‌కు నిలయాలుగా గురుకులాలు'

ఖమ్మంమయూరిసెంటర్: గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ పరిపాటిగా మారిందని, అన్నంలో పురుగులు, కుళ్లిన కూరగాయలతో విద్యార్థుల ప్రాణాలమీదకు వస్తుందని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు టి.లక్ష్మణ్ అన్నారు. వైరా ఎస్సీ గురుకులంలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని జి.రమ్య ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురై ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఆదివారం పీడీఎస్‌యు నాయకులు రమ్యను పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ.. జిల్లాలోని వైరా ఎస్సీ గురుకులంలో విద్యార్థినికి ఫుడ్ పాయిజన్ ఘటనపై ప్రభుత్వం విచారణ జరిపించాలన్నారు. విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలన్నారు.

పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవం



సంఘం జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మం సహకారనగర్: పీఆర్‌టీయూ సంఘం 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు సంఘం భవనంపై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 54 ఏళ్ల సుదీర్ఘకాలంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించామన్నారు. భవిష్యత్‌లో కూడా ఉపాధ్యాయుల పక్షాన నిలబడి సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. అనంతరం సంఘానికి విశేష సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులు జీవి రమణారెడ్డి, రెంటాల సుమతి, బి.సుభద్రాదేవి, వి.మోహన్‌దాస్, సిరిపురపు రమణారావులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇన్‌చార్జ్ కందుల వెంకట నర్సయ్య, మాజీ అధ్యక్షుడు మోత్కూరు మధు, విజయ అమృత్‌కుమార్, శేఖర్, రత్నకుమార్, గుడిపూడి శ్రీనివాస్, సతీష్, జయమ్మ, హరిత పాల్గొన్నారు.

దయాకర్‌రెడ్డికి సన్మానం

ఖమ్మంరూరల్: రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఖమ్మం జిల్లా ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ నాయకులు ఆదివారం దయాకర్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ... ట్రేడర్స్ సమస్యల పరిష్కారానికి మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లిందే తడవుగా సాధ్యమైనంత మేర పరిష్కరించి అండగా నిలుస్తున్నారన్నారు. నాయకులు ఉపేందర్, ఎస్‌కె.జానీ, కృష్ణ, కిషన్, గిరి, నర్సింహారావు, భద్రం, రామ్మూర్తి, వడ్లకొండ శ్రీను, దిలీప్, శ్రీకాంత్, శేఖర్‌రెడ్డి, రహీం పాల్గొన్నారు.



దయాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

సమస్యలపై మండలిలో చర్చిస్తా..

- ఎమ్మెల్సీ మధుసూదన్



మాట్లాడుతున్న మధుసూదన్

ఖమ్మం మామిళ్లగూడెం: గ్రామీణ వైద్యుల సమస్యలపై శాసనమండలిలో చర్చిస్తానని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్ అన్నారు. ఖమ్మం ఓ ఫంక్షన్‌హాలులో జరిగిన జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా మహాసభలో ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామీణ వైద్యులు అందజేస్తున్న అత్యవసర వైద్య సేవలను ప్రత్యేకించి అభినందించారు. సేవాభావంతో వైద్యం చేసే గ్రామీణవైద్యుల సమస్యలను పాలకులు చిత్తశుద్ధితో పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిట్టల నాగేశ్వరరావు మాట్లాడుతూ... ప్రభుత్వ వైద్య పథకాలలో గ్రామీణ వైద్యులను భాగస్వాములు చేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యులపై గాయకుడు అజయ్ పాడిన పాటల సీడీని, గ్రామీణ వైద్యుల క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, మోహన్, వెంకటనారాయణ, శంకర్, నగేష్, రవీందర్, న్యాయవాది మేకల సుగుణారావు, బెల్లంవేణు, ఈట, పరుచూరి వెంకటేశ్వర్లు, హర్షిత, వెంకటచారీ, మణికుమార్, వెంకటరామయ్య, ఎన్. సుదర్శన్, ఐ.నాగరాజు, బి.వెంకటేశ్వర్లు, రాము, రాములు, బి.క్రిష్ణమూర్తి, శ్రీనివాసరావు, దొడ్డ పాల్ రాజు, టి.జోషఫ్, వలి, భాస్కర్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

తలసేమియా బాధిత చిన్నారులకు రక్తదానం



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎస్సీ డీడీ కస్తాల సత్యనారాయణ

ఖమ్మంమయూరిసెంటర్: తలసేమియా బాధిత చిన్నారులకు విద్యార్థులు రక్తదానం చేశారు. ఖమ్మంలోని ఎస్సీ సంక్షేమశాఖ కళాశాల బాలుర(బీ) వసతిగృహ విద్యార్థులు ఆదివారం రితన్య ఆస్పత్రిలో గల తలసేమియా డేకేర్ సెంటర్‌లో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఎస్సీ డీడీ కస్తాల సత్యనారాయణ అభినందించి, సర్టిఫికెట్లు అందజేశారు. చదువుతో పాటు సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు ముందుంటున్నారన్నారు. తలసేమియా చిన్నారులకు రక్తం కొరత ఉందన్న విషయం తెలిసి విద్యార్థులను ప్రోత్సహించి రక్తదానం చేయించామన్నారు. తలసేమియా చిన్నారులకు రక్తం కొరత రాకుండా సమాజం వారికి అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ బాధ్యులు ప్రొద్దుటూరి రవిచందర్, వసతిగృహ సంక్షేమాధికారి సత్తార్, సంస్థ సభ్యులు ఎస్.ఉపేందర్ పాల్గొన్నారు.

వైభవంగా ఇరుముడి కార్యక్రమం



ఇరుముడులతో మాలధారులు

కామేపల్లి: మండలంలోని తాళ్లగూడెం గ్రామంలో శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మతల్లి దేవాలయంలో ఆదివారం గురుస్వామి కంపసాటి కృష్ణ ఆధ్వర్యాన మాలధారుల ఇరుముడి కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం మాలధారులు ఇరుముడితో పెనుగంచిప్రోలు తరలివెళ్లారు. పుచ్చకాయల వంశీ, సపావట్ పవన్, భట్టు నవీన్, భూక్యా నరేశ్, అంగడాల లక్ష్మయ్య, గోకర వేణు, ప్రసాద్, యశ్వంత్, రాజేశ్ ఉన్నారు.

తప్పులతడకగా కులగణన సర్వే



మాట్లాడుతున్న నాయకులు

ఖమ్మంఅర్బన్: ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు విషయంలో కాంగ్రెస్ ఎలాగైతే ప్రజలకు మోసం చేసిందో, సమగ్ర కుటుంబ బీసీ కులగణన విషయంలోనూ అలానే మోసం చేసిందని ప్రజలను నమ్మించి మోసం చేసిందని, అసెంబ్లీలో ప్రభుత్వం విడుదల చేసిన కులగణన సర్వే తప్పుల తడకగా ఉందని టీడీపీ నాయకులు విమర్శించారు. ఆదివారం టీడీపీ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో పార్టీ ఖమ్మం పార్లమెంట్ అడ్‌హక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్, కొండబాల కరుణాకర్, మల్లెంపాటి అప్పారావు తదితరులు మాట్లాడుతూ.. గతంలో 51 శాతంగా ఉన్న బీసీలు ఇప్పుడు 46 శాతానికి ఎలా పడిపోయారని ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుపై గవర్నర్ ఆమోదించి సంతకం చేయకుండా వర్గీకరణ చేసామని చెప్పుకోవటం ఎస్సీలను మోసగించటమే అన్నారు. ఈ సమావేశంలో నాయకులు నాగార్జున శ్రీనివాస్, మందపల్లి కోటేశ్వరరావు, రాజరాజేశ్వరి, పాలడుగు కృష్ణ ప్రసాద్, కర్నాటి అశ్వినికుమార్, మల్లెంపాటి లహరిస్, నాగాండ్ల లక్ష్మణ్, బోడేపూడి రవి, వేంకటేశ్వరరావు, నూకరపు కోటి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికాభివృద్ధి సాధించాలి



మాట్లాడుతున్న సీతారాములు

నేలకొండపల్లి: విద్యార్థులు సాంకేతిక విద్యతో ఉపాధి మార్గాల ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు సూచించారు. మండల కేంద్రంలో ఆదివారం వసుంధర ఒకేషనల్ జూనియర్ కాలేజీ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు స్వయం ఉపాధి వైపు పయనించాలని, ప్రభుత్వం యువత ఉపాధి కోసం అనేక రంగాలలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ కె.రాజశేఖర్‌గౌడ్, కాలేజీ యాజమాన్యం కుమార్, ఆనంద్‌కుమార్, కన్యాకుమారి, విజయ కుమారి, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ దుర్గ, సిబ్బంది సుగుణ, నవ్య, శ్రీలత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇక్కడ అన్నీ ఆమే..!



అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు భోజనం వడ్డిస్తున్న టీచర్ గీత

- విద్యాబుద్ధులతో పాటు ఆహారం తయారీ
- ఆయా పోస్టును భర్తీ చేయని అధికారులు
- నెలలు గడుస్తున్నా పట్టించుకోని వైనం

తిరుమలాయపాలెం: అంగన్‌వాడీ కేంద్రంలో ఆయా పోస్టును భర్తీ చేయకపోవడంతో టీచరే అన్నీ తానై పిల్లలకు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు ఆహారం తయారు చేసి వడ్డించాల్సిన వస్తోంది. ఇది తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం-1లోని దుస్థితి. మండలంలోనే అత్యధికంగా 21 మంది పిల్లలున్న ఈ కేంద్రంలో జూన్‌లో ఆయా రిటైర్ కాగా అప్పటి నుంచి ఆ పోస్టు ఖాళీగా ఉంది. దీంతో కేంద్రంలోని పిల్లలను టీచర్ మద్దినేని గీత అన్నీ తానై చూసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

సెలవులు లేకుండా..

చిన్న పిల్లల పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాల్సిన పరిస్థితుల్లో పిల్లలకు అందించాల్సిన ఆహారాన్ని కూడా అంగన్‌వాడీ టీచరే తయారు చేసి వడ్డిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. సెలవు పెట్టే పరిస్థితి కూడా లేదని టీచర్ ఆవేదన వ్యక్తం చేస్తోంది. అధికారులు స్పందించి ఆయా పోస్టు భర్తీ చేయాలని కోరారు. ఈ విషయమై అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సావిత్రిని వివరణ కోరగా.. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం పోస్టును భర్తీ చేయాల్సి ఉందన్నారు.